## కామెడీ కథ

# నీలకంఠంగారి మతిమరుపు లీలలు

**"ఏవండీ! స్నానం చేసారా?"**
**వంటింట్లోంచి అరిచింది విశాలాక్షి.**

''అబ్బబ్బా! ఎవరెవరో వచ్చి ఇంట్లోకి దూరిపోయి అరుస్తుంటారు. ఏవమ్మో! ఆ అరిచేదేదో ు ఇంట్లోకి వెళ్ళి అరవకూడదూ-పాపం! మీ ఇంట్లో మీ ఆయన ఎదుర చూస్తున్నారేమో!'' న్యూస్‌పేపరు చేత బట్టుకుని కళ్ళజోడు సవరించు ంటూ వంటింట్లోకి వచ్చాడు నీలకంఠం.

''ఏంటండీ? ఆ అరిచింది నేనే!'' అంది విశాలాక్షి.

''తెల్సులేవమ్మా! అందుకే అం న్నా- వెళ్ళి మీ ఇంట్లో మీ ఆయన మీద కేకలేయ్ మీ ఆయనని మీ ఇంట్లో పెట్టుకుని ఇక్కడ నా ఇంట్లో కొచ్చి అరిస్తే ఆయనకెలా వినిపిస్తుం '' చిరాగ్గా అడిగాడు నీలకంఠం.

''అయ్యో నా ఖర్మ! ఇప్పుడు స్నానం చేసారా అని అడిగింది మిమ్మల్నేనం !'' వాపోయింది విశాలాక్షి.

''అదే..నా స్నానంతో నీకేమిటి ప వెళ్ళి మీ ఆయన్ని అడుగు. మా ఆవిడ ఏ క్షణమైనా రావచ్చు. నిన్ను మా ఇంట్లో నేనుం చూసిందంటే టైప్ కొట్టేస్తుంది!'' అంటూ తి వేళ్ళని ఆడించాడు నీలకంఠం.

''ఓ ముక్కోటి దేవతలారా! ఈ స్తురాలికి ఏమిటీ విషమపరిస్థితి? మా వారికి బ గా మతిమరుపు ఎక్కువయిపోతోంది-అయి గత నెల రోజుల్నుంచి మరుపుమతీదేవి వ్ర మతిలేకుండా బాణామతి పూనినట్టు చేస్తున ఈ భక్తురాలికి బహుమతి రూపంలో నా భర్త తిమరుపుని పోగొట్టేందుకు అనుమతి రేం?'' అంటూ దేవుళ్ళ పటాల ముందుకు గెత్తింది విశాలాక్షి.

''ఏమిటీ? మీ ఆయనకి మతిమర ? మరి ఎవరైనా డాక్టరుకి చూపించలేకపోయా '' అడిగాడు నీలకంఠం.

''మీరు మన కొడుకు-కోడల్ని హై రాబాద్ వెళ్ళి చూసొచ్చాక డాక్టరుకి చూ స్తాను!'' అంటూ విశాలాక్షి బీరువాలోంచి త , నీలకంఠం పెళ్ళయిన తర్వాత కల్సి దిగిన ఫ టో తీసుకొచ్చి చూపించింది.

''అదేంటి? ఈ స్టూడియోవా నాతో పాటు నిన్ను కలిపి తీసాడేంటి ఫొటో'' ఆశ్చర్యంగా అడిగాడు నీలకంఠం.

''మనిద్దరం భార్యాభర్తలమని వాడు గ్రహించాడు గనక-ఇప్పటికైనా తెల్సిందా మనం భార్యాభర్తలమని!''

''అరెరే! ఇందాకట్నుంచి నువు నా గురించే మాట్లాడుతున్నావా? అంటే- నువ్వే మా ఆవిడవి కదూ! మరి చెప్పవేంటి? నువు భలే టైపు కొడ్తావే!'' నవ్వాడు నీలకంఠం.

''అమ్మయ్య! ఇప్పటికైనా గుర్తొచ్చిందా? ఇక వెళ్ళి టైపు కొట్టి రండి. నా మతిమరుపుమండా! నాకూ తగులుకుంది చూసారా! వెళ్ళి స్నానం చేసి రండి..భోంచేసి హైదరాబాద్‌కి వెళ్దురుగానీ-కొడుకు కోడల్నీ చూసి రావాలి మీరు!'' తొందర చేసింది విశాలాక్షి.

''సర్లే! ఇపుడే వెళ్తున్నా!'' అంటూ బాత్‌రూంలోకి దూరాడు నీలకంఠం.

నీలకంఠం విశాలాక్షిల ఏకైక సంతానం బాలగోపాలం. హైదరాబాద్‌లో టైపింగ్ ఇన్స్టిట్యూట్ నడిపిస్తున్నాడు. చదువు అబ్బలేదు బాలగోపాలానికి. దాంతో నీలకంఠం కొడుకు చేత తనకిష్టమైన టైపింగ్ ఇన్స్టిట్యూట్ పెట్టించాడు. ఇంత చేస్తే నీలకంఠానికి టైప్ మిషన్ల ఫ్యాక్టరీ ఉంది కాబోలు అనుకునేరు. అబ్బో! అంత టైపే లేదు. అలాగని నీలకంఠం టైపిస్ట్‌గా పని చేస్తున్నాడేమో లేక పని చేసి రిటైర్ అయ్యాడేమో అనుకునేరు. ఊహూ! అంత 'టైపే' లేదు.

మరెందుకు టైపింగ్ అంటే ఆయనకి అంతిష్టం? 'టైపు', 'టైపు' అంటూ ఊరికే ఊతపదంలా టైపుతుంటాడు ఆ పదాన్ని! దానికో కథ ఉంది-

చిన్నప్పుడు నీలకంఠం స్కూలికి వెళ్తున్నప్పుడు టైప్ ఇన్స్టిట్యూట్‌లో టైప్ కొడుతున్న స్టూడెంట్స్‌ని గమనించేవాడు. అది చూసి ఏదో మిషన్! దాని మీద బటన్లు స్టూల్ మీద కూర్చుని జనాలు టకటకమంటూ కొ ట్టడం చూసి-'ఎందుకలా ఒక్కొక్క బటన్‌ని ఒక్కొ క్కడం- ఏకంగా ఒకేసారి అన్ని బట కూర్చున్న స్టూల్ ఎత్తి ఒత్తేస్తే పోలా!' అను వాడు.

కానీ-ఎపుడూ టైపింగ్ జోలికి పోలే అయినా దానిపై మోజు అతన్తో పాటే పెరుగు వచ్చింది.

తను గవర్నమెంటు ఆఫీసులో గుమాస్తా వెలగబెట్టినా, కొడుకుకి చదువు అబ్బకపోయి ఎంతోకొంత డబ్బు పోగుచేసి కొంత లోన్ కొడుకు చేత టైపింగ్ ఇన్స్టిట్యూట్ పెట్టించా నీలకంఠం.

అపుడపుడూ కొడుక్కి ఉత్తరాల్లో- ''ఏం టైప్ బాగా కొడ్తున్నావా?'' అంటూ సంబరం రాస్తాడు. దానికి బాలగోపాలం ''నాన్న! నేను ట కొట్టడం మాని కొట్టిస్తున్నాను-అంటే నేర్పి న్నాను!'' అంటూ రాస్తాడు.

మరో ముఖ్యవిషయం, నీలకంఠానికి ఉ మతిమరుపు గురించి- అది మామూలు మతిమరుపు కాదు. అప్పుడప్పుడూ తన భార్య విశాలాక్షినే మరిచిపోయి విచిత్రంగా ప్రవర్తిస్తుంటాడు.

బాలగోపాలానికి పదేళ్ళ వయసు ఉ ప్పుడు-మార్కెట్‌కి తీసుకెళ్ళి, వాడిని అక్కడే మరిచిపోయి చేతులూపుకుంటూ ఇంటికొచ్చేశాడు నీలకంఠం.

భార్య లబోదిబోమంది- ''అసలు మనకు కొడుకు ఎక్కడ్నుంచి వచ్చాడు?'' అన్నాడు నీలకంఠం సాలోచనగా.

ఆ తర్వాత బాలగోపాలం ఎంచక్కా కూరగాయల్తో సహా మార్కెట్ నుండి ఇంటికి వచ్చాడు- ''అమ్మా! నాన్న ఎక్కడో తప్పిపోయాడే!'' అంటూ.

రాన్రానూ నీలకంఠానికి మతిమరుపు పెరుగుతూ వచ్చింది. ఓసారి బాత్‌రూంలో స్నానం చేస్తూ ఒళ్ళంతా సబ్బు పట్టించుకుని నీళ్ళతో కడిగేసుకోవడం మర్చిపోయి టవల్ చుట్టుకుని బైటకొచ్చాడు నీలకంఠం. ఇవన్నీ గమనించే విశాలాక్షి ఆయన షేవింగ్ చేసుకునేటప్పుడుగానీ-వాచీలో టైం చూసుకునేటప్పుడుగానీ, ఆయనకి 'టీ' ఇవ్వదు.

మొన్నామధ్య ఆఫీసుకెళ్ళాడు నీలకంఠం ఎప్పటిలానే- టేబుల్ ముందు కూచుని ఫైల్సన్నింటిని ముందేసుకుని సీరియస్‌గా స్టడీ చేస్తున్నాడు. ఇంతలో ఓ శాల్తీ వచ్చి ఎదురుగా వచ్చి కూర్చున్నాడు.

అది గమనించిన నీలకంఠం - ''చెప్పండి! వాట్ కెన్ ఐ డూ ఫర్ యూ?'' ఎంతో పొలైట్‌గా



కదిలాడు.

''మీరా కుర్చీ ఖాళీ చేస్తే!'' అంటూ ఏదో అడిగాడు ఆ వ్యక్తి.

ఇంతలో నీలకంఠం మధ్యలోనే కల్పించుకుని ''ఆఫీసు స్టాఫ్ కూర్చునే కుర్చీల్లో మీరు కూర్చో కూడదు. అసలు పనేంటో చెప్పండి'' సీరియస్‌గా చెప్పాడు.

''అబ్బే! అది కాదండి..ఈ కుర్చీ నాకు!'' అని ఆ వ్యక్తి అంటుండగా నీలకంఠం మళ్ళీ కల్పించుకుని ''ఏంటీ? ఈ కుర్చీని నేను నాకాలా? ఏం నేను నీ కంటికెలా కనిపిస్తున్నాను? కుర్చీని నాకమంటున్నాడు. ఎవరయ్యా ఇతను? వెళ్ళు, వెళ్ళు! నన్ను పని చేసుకోనీమ్!'' కోపంగా అన్నాడు.

''ఓరి దేవుడోయ్! మా జనరల్ మేనేజరు గారు కొంపదీసి నన్ను ఉద్యోగంలోంచి ఊడబీకి పారేయలేదు కదా! నా స్థానంలో వేరొకర్ని అపుడే అపాయింట్ చేసేసారు- ఇపుడు నాకు దారి?'' అంటూ ఆ వ్యక్తి బావురుమంటూ జనరల్ మేనేజరుతో మొరపెట్టుకోవడానికి పరుగు తీసాడు.

ఇంతలో మిగతా స్టాఫ్ అంతా నీలకంఠం టేబుల్‌వైపు దృష్టిసారించారు.

''ఎవరీ కొత్త ఎంప్లాయీ? పాపం సుబ్బారావుని ఊడబీకి జీఎమ్‌గారు ఈయన్ని పెట్టారేమో? పాపం ఎటువంటి నోటీసు, వార్నింగ్ లేకుండా సుబ్బారావుని ఉద్యోగంలోంచి తొలగించడం అన్యాయం!'' ఇలా తలా ఒక రకంగా అనుకుంటూ తమ తోటి ఉద్యోగికి ఇలా అన్యాయం జరిగితే ఊరుకునేది లేదనే నిర్ణయానికి వచ్చేసి మిగతా ఉద్యోగులు అంతా జనరల్ మేనేజరు రూంలోకి దూసుకెళ్ళారు.

జనరల్ మేనేజరుకి అప్పటికే విషయం సరిగ్గా అర్థమైనా సగం అయోమయంలో పడిపోయాడు. స్టాఫ్ అంతా తన రూంలోకి దూసుకు రావడంతో బిత్తరపోయాడు. దానికి తోడు-స్టాఫంతా ముక్తకంఠంతో ''జీఎమ్ డౌన్ డౌన్! ఉద్యోగులపై అధికారులు అకారణంగా వేటు వేయడం దారుణం! దాన్ని మేం ఖండిస్తున్నాము!'' అంటూ గోల మొదలుపెట్టారు.

జీఎమ్‌గారికి జుట్టు పీక్కోవడం మినహా ఏమీ తోచడం లేదు. వాళ్ళని శాంత పరచాలనుకున్నా వినే స్థితిలో లేరు.

ఇక్కడ నీలకంఠం తన పనిలో తీవ్రంగా నిమగ్నమయి వుండగా ఫేన్‌గాలికి ఓ ఫైల్ కాగితాలు

రాజు

చెల్లాచెదురుగా ఎగురుతూ కిటికీలోంచి బయటికి ఎగిరిపోయాయి. అది గమనించి వాటిని అందుకోబోయాడు. కిటికీలోంచి కొన్ని కాగితాలు వెళ్ళి రోడ్డు మీదకి ఎగిరొచ్చాయి. నీలకంఠానికి ఏమీ పట్టినట్లు లేదు. కిటికీలోంచి బయటికి దూకి రోడ్డు మీదకి పరుగెత్తాడు. అతని కంటికి ఫైల్ కాగితాలు మాత్రమే కన్పిస్తున్నాయి. రోడ్డు మీద వాహనాలు యమస్పీడ్‌గా వెళ్తున్నాయి. అంతకంటే వేగంగానే రోడ్డుమీదకి పరుగెత్తాడు నీలకంఠం. కీచుమంటూ శబ్దాలు చేస్తూ ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయాయి. అప్పటికీ నీలకంఠం పట్టించుకోలేదు, నింపాదిగా కాగితాల్ని ఏరుకున్నాడు. తర్వాత ముందుకు అడుగేసాడు. అపుడతనికి అతని ఆఫీసు కొలీగ్ ఒకతను కల్సి పలకరించాడు. అతన్తో మాట్లాడుకుంటూ ఆఫీసుకెళ్ళిపోయాడు. తను ఇప్పటిదాకా పనిచేసింది వేరే ఆఫీసని తెలీనే తెలీదు అతనికి. అక్కడ చిచ్చుపెట్టి వచ్చిన నీలకంఠానికి తెలీదు, ఆ ఆఫీసు స్టాఫ్ రోడ్డు మీదకి వచ్చి రాస్తారోకో చేస్తున్నారని. అందుకే వాహనాలు ఎక్కడివక్కడే ఆగిపోయాయని. ఆ గోల కూడా అతను పట్టించుకోలేదు.

ఇలాంటివి నీలకంఠం మతిమరుపు లీలలు.

ఇకపోతే-బాలగోపాలానికి ఈమధ్యనే పెళ్ళిచే

సారు నీలకంతం దంపతులు. ఆని భార్య సుమాల్య, ఏదో ప్రైవేట్ కంపెనీలో కంప్యూటర్ ప్రోగ్రామర్‌గా పనిచేస్తోంది.

ఇది టూకీగా నీలకంతంగారి కథ.

ఇహ ప్రస్తుతంలోకి వస్తే-

స్నానం చేయడానికి బాత్‌రూంలోకి దూరిన నీలకంతం, స్నానం పూర్తయ్యాక టవల్‌కి బదులుగా చదువుతూ వెంట తీస్కెళ్ళిన న్యూస్‌పేపర్‌ని ఒంటికి చుట్టుకొని వచ్చాడు. అది చూసి మళ్ళీ తల పట్టుకుంది విశాలాక్షి.

''హే! మరుపుమళీదేవీ! హేమిటి తల్లీ! నాకీ పరీక్ష?'' అంటూ వాపోయింది. తర్వాత బట్టలు మార్చుకుని భోజనం ముగించాడు నీలకంతం.

ఆయన భోజనం ముగించాక - ''అబ్బాయిని కోడల్ని చూసి రండి! సాయంత్రానికి అక్కడే వుండి ఆ మర్నాడు బయల్దేరి రండి! శంకరగిరి మాన్యాలని వెతు

> ## ఎన్నో ఆశలు
>
> **'శేషు' తర్వాత రాజశేఖర్ నటిస్తున్న కొత్త చిత్రం 'భరత్‌సింహారెడ్డి'. యూత్ చిత్రాల దర్శకుడు తేజ నిర్మాతగా ఎస్.ఎ.రాజ్‌కుమార్ సంగీతాన్ని సమకూరుస్తున్న ఈ చిత్రంలో మీనా, గజాల హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ ప్రముఖ తారలు నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో చూద్దాం.**



క్కుంటూ వెళ్ళకండి! అసలే మీకు మతిమరుపు ఎక్కువ!'' అంది విశాలాక్షి.

''మతిమరుపా! అంటే ఏంటే? తెలుగు పదమేనా? లేక ఎదురింటావిడ నేర్పిన తమిళం మాటా?'' సాలోచనగా అడిగాడు నీలకంతం.

''ఏదో లెండి! మీరు మాత్రం జాగ్రత్తగా వెళ్ళి రండి!'' అంటూ సాగనంపింది.

నీలకంతం రోడ్డు మీదకొచ్చాడు. ఇంతలో ఆటోవాడు వచ్చి ఆగాడు-.

''ఏం సార్? వస్తారా?''

''ఎక్కడికి?'' అడిగాడు నీలకంతం.

''మీరు చెప్పండి సార్!''

''నేనేం చెప్పను?''

''ఎక్కడికెళ్ళాలో చెప్పండి!''

''చెప్తే ఏం చేస్తావంట?''

''మిమ్మల్ని అక్కడ దిగబెడ్తాను!''

''ఏం నేను వెళ్ళలేననా నీ ఉద్దేశం? నేనంత వెర్రి వెధవలా కన్పిస్తున్నానా?'' చిరాగ్గా అడిగాడు నీలకంతం.

''అరే! అది కాదుసార్! మీరు వెళ్ళే చోటుకి మిమ్మల్ని తీసుకెళ్తా అంటున్నా!'' అన్నాడు ఆటోవాడు.

''అదేనయ్యా- నేను వెళ్ళాల్సిన చోటుకి నేను వెళ్ళలేననా నీ ధీమా? తీసుకెళ్ళి దిగబెడ్తానంటున్నావ్!'' కోపంగా అన్నాడు నీలకంతం.

'ఓరి దేవుడోయ్! ఇంకోసారి పాసింజర్ని 'వస్తారా?' అని అడిగితే చెప్పుతో కొట్టుకుంటా! బుద్ధి గడ్డి తిని నిన్నడిగాను!' అంటూ ఆటోవాడు పారిపోయాడు.

అంతలోనే మరో ఆటోవాడు వచ్చి ఆగాడు-

''ఏం సార్? హైదరాబాద్‌కి వెళ్ళాలా?''

''అవును!''

''అయితే రండి సార్! ఎక్కడండి- రైల్వేస్టేషన్‌కా- బస్ స్టాండ్‌కా?'' అడిగాడు ఆటోవాడు.

''ఏంటి? తమాషాగుందా? నేను హైదరాబాద్‌కెళ్ళాలంటే రైల్వేస్టేషన్- బస్‌స్టాండ్ అంటున్నావ్?'' కోపంతో అరిచాడు నీలకంతం.

''అదేసార్! హైదరాబాద్‌కి వెళ్ళాలంటే బస్సో, ట్రైనో ఎక్కాలి గదా సార్!''

''నేనేం ఊరుకి కొత్తగా వచ్చిన ఉల్లాగా కన్పిస్తున్నానా? హైదరాబాద్ పోవాలంటే అవి ఎక్కమంటావ్- బస్సులోనో ట్రైన్‌లోనో వెళ్ళాలంటావ్- ఫో? పోవయ్యా! పెద్ద చెప్పొచ్చావ్-ఏం? ఆటోలో ఎక్కినప్పుడు ఈ ఆటోలో హైదరాబాద్‌కి వెళ్ళలేమా?'' అన్నాడు నీలకంతం.

''ఆటోలో హైదరాబాద్ దాకా?'' నోరు వెళ్ళబెట్టాడు ఆటోవాడు.

''అవును! ఏం? అయినా నాతో ఏమిటి. మొన్నటికి మొన్న వెళ్ళొచ్చాను- జస్ట్ వాకబుల్ డిస్టెన్స్! హైదరాబాద్ వెళ్ళాలి అంటే 'హైదరాబాదా?' అంటూ క్వశ్చన్‌మార్క్ ఫేసొకటి ఇస్తున్నావు- నాతో తమాషా చేస్తే టైపు కొట్టేస్తా!'' ఒకింత గాంభీర్యం ధ్వనించింది నీలకంఠం గొంతులో.

''హావిటీ? జస్ట్ వాకబుల్ డిస్టెన్సా? మొన్నటికి మొన్న నూట ముప్పయి ఐదు కిలోమీటర్లు అటు, నూట ముప్పయి ఐదు కిలోమీటర్లు ఇటు నడిచొచ్చి ఇంకా నిలబడే వున్నది తమరే? నిజ్జంగా నమ్మమంటారు!'' చిర్రెత్తుకొస్తోంది ఆటోవాడికి. ''ఇపుడు బేరం కుదరకపోతే ఇదే వాకబుల్ డిస్టెన్స్‌ని ఇంతే తేలికగా నడుచుకుంటూ వెళ్ళిపోతారన్నమాట!'' అన్నాడు ఆటోవాడు.

''అవునయ్యా! సరిగ్గా చెప్పు-బాడుగ కుదరకపోతే నడుచుకుంటూ వెళ్ళిపోతాను హైదరాబాద్‌కి!'' అన్నాడు నీలకంతం.

''సర్లెండి సార్! మీ దగ్గర ఎక్కువేం తీసుకుంటానులెండి! ఐదు..ఐదంటే ఐదు వంద కాగితాలు ఇవ్వండి- హైదరాబాద్ దగ్గర డ్రాప్ చేస్తాను'' అన్నాడు ఆటోవాడు.

''అదీ..అలా అన్నావ్! బావుంది పద!'' అంటూ ఆటోఎక్కాడు నీలకంతం.

ఆటోవాడు అక్కడికి నీలకంతానికి టోపి వేసేసి పాపం క్షేమంగానే హైదరాబాద్ చేర్చాడు.

అక్కడ-బాలగోపాలం తన

తండ్రిని రిసీవ్ చేసుకోవడానికి భార్య సుమాల్యతో వచ్చాడు. వాళ్ళతోబాటే బాలగోపాలం స్నేహితుడు పరాంకుశం, అతని భార్య అమూల్య కూడా వచ్చారు.

నలుగురూ నీలకంఠం పాదాలకి నమస్కరించారు. ఉబ్బితబ్బిబ్బయిపోతూ ''శీఘ్రమేవ కళ్యాణ ప్రాప్తిరస్తు!'' అంటూ దీవించాడు. నలుగురూ ముసిముసిగా నవ్వుకున్నారు ఆ సలాయన మతిమరుపుకి.

అందరూ బాలగోపాలం ఇంటికి చేరుకున్నారు.

కొడుకుతో మాట్లాడుతూ ''ఏరా టైప్ బాగా కొడుతున్నావా?'' సంబరంగా అడిగాడు నీలకంఠం.

''కాదు నాన్నా! టైప్ కొట్టిస్తున్నాను అంటే టైప్ నేర్పిస్తున్నాను'' అన్నాడు బాలగోపాలం నవ్వుతూ.

''అదే లేరా! అవున్రా? టైప్ మిషన్ మీద బటన్లని ఒకేసారి అన్నింటినీ నొక్కేస్తే ఎలా ఉంటుంది?'' తన మనసులో తనని ఎంతో కాలంగా వేధిస్తున్న సందేహాన్ని బయటపెట్టాడు నీలకంఠం.

అది విని అక్కడే ఉన్న పరాంకుశం కిసుక్కున పడీ నవ్వాపోడు-

నీలకంఠం అది గమనించి అతను తనను చూసే నవ్వుతున్నాడని తెలీక, ''ఏమైందిరా వీడికి? ఇప్పటిదాకా బానే ఉన్నాడు. కుర్రగాడికి కితకితలు పెడితే సకిలించినట్లు నవ్వుతున్నాడు. కొంపదీసి దార్లో ఏదైనా వింత జంతువు వాడ్ని కరవలేదు కదా! అయ్యో పాపం! అదే నిజమైతే వాడికి పిచ్చి ఇంజెక్షన్లు ఇవ్వాలో బొడ్డు చుట్టూ! అప్పటికీ నయమవ్వక వాడు ఏ అడివిలోకి పరుగెడతాడో సకిలిస్తూ!'' అన్నాడు సానుభూతిగా.

దాంతో పరాంకుశం నవ్వుకి బ్రేక్ పడింది.

బాలగోపాలం అది గమనించి చిన్నగా నవ్వుతూ ''అన్ని బటన్లని ఒకేసారి నొక్కలేం నాన్నా!'' అన్నాడు.

''ఒకవేళ నొక్కామే అనుకో! ఎలా ఉంటుంది?'' థ్రిల్లింగ్‌గా అడిగాడు నీలకంఠం.

''నొక్కలేం నాన్నా..మన చేతులకి పదే వేళ్ళు కదా ఉన్నాయి. అన్ని బటన్లని ఒకేసారి నొక్కడం కష్టం!''

''ఊ! ఏమంత కష్టం కాదు లేరా! కూర్చున్న స్టూల్ ఎత్తేసి బటన్ల మీద పెట్టి నొక్కేస్తే సరి!'' ఈమాత్రం కూడా తెలీదా అన్నట్లు ఫీలింగ్ పెట్టాడు నీలకంఠం.

అది విని మళ్ళీ పొర్లిపొర్లి, దొర్లిదొర్లి నవ్వే యాలని అనుకుని మళ్ళీ ఏ జంతువుగా తనని పోలుస్తాడోనని జడుసుకుని నోరు మూసుకున్నాడు పరాంకుశం.

బాలగోపాలానికి తన తండ్రి ఇంకా ఐదేళ్ళ పసిపిల్లాడిలానే అన్పించాడు. ఆయన అమాయకత్వానికి మనసులోనే నవ్వుకుని ''లేదు నాన్నా! టైప్ మిషన్ మీద ఒక్కసారి ఒక బటన్ మాత్రమే నొక్కగలుగుతాం! అపుడే ఆ బటన్ మీది అక్షరం టైప్ అవుతుంది- అంటే అచ్చవుతుందన్న మాట!'' విడమర్చి చెప్పాడు బాలగోపాలం.

''అలాగా! అలా చెప్పు!'' తలపంకించాడు నీలకంఠం.

''అది సరేగానీ నాన్నా! మీ మతిమరుపు ఎలా ఉంది? అమ్మని మీ మతిమరుపుతో సతాయించడం లేదు కదా!''

''అబ్బే! అది..అది..అదేం లేదురా!'' తడబడ్డాడు నీలకంఠం- తన మతిమరుపు గురించి గిల్టీ ఫీలింగ్ కల్గిందాయనకి.

ఇంతలో సుమాల్య, అమూల్య ఇద్దరూ టీ, ఫలహారాలు తీసుకొచ్చారు. వాళ్ళలో ఎవరు తన కోడలో తెలియక సతమతమవుతున్నాడు నీలకంఠం. ఆయనకి గుర్తు రావడం లేదు. ఒకవేళ కొడుకుని అడిగితే..పరువు పోతుంది! అలాగని కోడలు ఎవరో తెలియక- ఆమె బాగోగులు ఎలా తెల్సుకునేది? గొప్ప ధర్మసందేహంలో పడిపోయాడు నీలకంఠం.

ఇంతలో ''అత్తయ్యగారు ఎలా ఉన్నారు మావయ్య?'' అడిగింది కోడలు.

'హమ్మయ్య!' అంటూ ఊపిరి పీల్చుకున్నాడు నీలకంఠం.

''ఆ! బావుందమ్మా! ఇదిగో ఆవకాయ పచ్చడి పంపింది! తీసుకో! ఇంతకీ మీ నాన్నగారు బావున్నారా?'' అడిగాడు నీలకంఠం.

''ఆ! బావున్నారు మావయ్య! మిమ్మల్ని అడిగినట్లు చెప్పమన్నారు!'' అంది కోడలు.

నీలకంఠానికి ఇపుడు డౌటు క్లియర్ అయిపోయింది. తన కోడలు ఆ ఇద్దరిలో ఎవరో తెల్సిపోయింది.

## 'గెలుపు'కెరటాలు

'గెలుపు' చిత్రం షూటింగ్ శరవేగంగా సాగుతోంది. లయ, సౌందర్య, సుహాసినీలు కలిసి నటిస్తున్న ఈచిత్రంలో డిఫెన్స్ లాయర్ పాత్ర పోషిస్తోంది సౌందర్య. యూత్ చిత్రాల నేపథ్యంలో ప్రముఖ తారలు నటిస్తున్న గెలుపు విజయావకాశాలపై పరిశ్రమ అంతా ఎంతో ఆసక్తికరంగా ఎదురు చూస్తోంది.



మధ్యాహ్నం భోజనాలయిన తర్వాత- బాలగోపాలం తన స్నేహితుడు పరాంకుశం అతని భార్య అమూల్యని ఆ రోజుకి అక్కడే వుండిపొమ్మన్నాడు. సరేనన్నారు వాళ్ళు.

మరునాటి ఉదయం బయల్దేరడానికి సిద్ధమయ్యాడు నీలకంఠం.

సాగనంపడానికి బాలగోపాలం దంపతులు, పరాంకుశం దంపతులు రైల్వేస్టేషన్‌కి వచ్చారు.

'ఆటోలో వెళ్తాను! రైల్లో టికెట్‌కి ఎక్కువ ఖర్చవుతుందేమో!' అని అనబోయి ఆగిపోయాడు నీలకంఠం. మళ్ళీ ఎక్కడ తన అమాయకత్వం బయటపడ్తుందోనని.

''మీ కోడల్ని ఆశీర్వదించండి నాన్నా!''

అంటూ బాలగోపాలం సుమాల్యతో ! కంతరా పాదాలకి నమస్కరించారు.

''అదేంట్రా? కోడల్ని పక్కనబె ఈ అమ్మాయితోపాటు కాళ్ళు మొక్కుతు ్నవ్?'' ఉండబట్టలేక అడిగేసాడు నీలకంతం.

''అదేంటి నాన్నా? మీ కోడల్ని అప్పు మర్చి పోయావా? అంటే ఇంకా మీకు మ ్రుపు పోలేదన్నమాట!'' నిష్ఠూమాడాడు ాలగో పాలం.

కొడుకు తనని ఆటపట్టించడం లే కదా! ఏమో? అయినా-నిన్న

కుశం? నీక్కూడా మతిమరుపు ఉందా ఏంటి నీ భార్యని మర్చిపోయి మా కోడల్ని నీ భార్యను కుంటున్నావా?'' కేకలేసాడు.

''లేదు నాన్నా! ఇపుడు మీ ఆశీర్వాదం తీసు కుంది మీ కోడలే!'' చెప్పాడు బాలగోపాలం.

''మరి నిన్న నాతో మీ అమ్మ క్షేమసమాచా రాలు అడిగింది ఆ అమ్మాయి కదా!'' సుమా ల్యని చూపిస్తూ అడిగాడు నీలకంతం.

''మీకు మతిమరుపు పోయిందా- లేదా అని నిర్ధారించుకోవడానికి మేం చిన్న నాటకం ఆడాం అంతే!'' అన్నాడు బాలగోపాలం.

''కానీ- ఇప్పుడు మీరు బాగానే పసికట్టారు. నిన్న మీ

## మెగాస్టార్ మ లబు

మెగాస్టార్ సినిమాలంటే అందరికీ ఆసక్తే. త్త చిత్రం 'ఇంద్రా ఆడియో క్యాసెట్లు సంచలనం సృష్టిస్తున్నాయ అంటున్నారు. అదెంతవ రకూ నిజమో తెలియదు గానీ ఆయన చిత్రం లీజయ్యే టైంకే మాస్ హీరోగా పేరుతెచ్చుకున్న జూనియర్ ఎన్టీఆర్ త్రం అల్లరిరాముడు కూడా విడుదల కానుండడంతో అంతటా ఉత్కంఠ కొంది. అందుకేనేమో ఆర్తి అగర్వాల్, సోనాలీబెంద్రే వంటి గ్లామరస్ త లతో 'ఇంద్ర'ని నిర్మిస్తు న్నారు. ఇంద్ర రిలీజయిన రెండు వారాల వ హా అల్లరిరాముడు చిత్రాన్ని రిలీజ్ చేయకుండా చూడాలని ప్రయత్నాలు స్తున్నారు.



'మావయ్యా అత్తయ్య బావుందా?' అంటూ అడిగింది ఈ అమ్మాయి కానేకాదు- మరలాంట పుడు ఆ అమ్మాయేకదా తన కోడలు! మరిపుడేంటి వీడు తన ఫ్రెండు భార్యని నా కోడలుగా అంటున్నాడు! ఏది నిజం? కొడుకు చెప్పేదే నమ్మేస్తే తను ఇంకా మతిమరుపువాడ్నేనని మన సులో అనుకుంటాడు. ఎందుకంటే నిన్న తన కోడలుగా తనతో మాట్లా డింది ఈమె కానేకాదు. నమ్మకపోతే బయటికే మతిమరుపు ఇంకా పోలేదా? అనేస్తాడు. ఏం చేసేది? అంటూ బుర్ర వేడెక్కి- పోయేలా ఆలోచిస్తున్నాడు నీల కంతం.

'ఏదేమైనా కొడుకుని చివాట్లు పెట్టాల్సిందే..కొంపదీసి వాడికి గానీ మతిమరుపు వారసత్వంగా సంక్రమించ లేదుకదా! అదే నిజమైతే ఇప్పటికే ఆల స్యమైంది. రెండు కాపురాలు నాశనమ వుతాయి. ఇపుడే కొడుకుకి జ్ఞానబోధ చేయాలి' అనుకున్న నీలకంతం- ''ఒరేయ్! బడుద్దాయ్! నా మతిమ రుపు నీకొచ్చినట్లుందిరా! నీ స్నేహి తుడి భార్యని నీ భార్యనుకుంటు న్నావ్- తప్పుకదూ! ఏం బాబూ పరాం

కోడలుగా మిమ్మల్ని పలకరించిన అమ్మాయి నేనూ ఒకటి కాదని. కాబట్టి మీరు మనుషుల్ని బాగానే పోల్చుకోగలరని.. అంటే మీకు మతిమ రుపు తగ్గుతోందన్నమాట!'' అంది సుమాల్య.

సంభ్రమంగా చూసాడు నీలకంతం.

''అయినా! నాకు మతిమరుపు ఉందా లేదా? అని మీరెందుకు తేల్చుకుందామనుకున్నారు?'' అడిగాడు నీలకంతం.

''అమ్మ నిన్న మీరు బయల్దేరాక ఫోన్ చేసి చెప్పింది నాన్నా! మీరు ఆటో ఎక్కుతుండగా చూసిందట. అందుకే నేను రైల్వేస్టేషన్, బస్స్టాం డ్ల దగ్గర కాకుండా ఆటోస్టాండ్ దగ్గర వెయిట్ చేసాను!

మీ మతిమరుపు రోజు రోజుకి ఎక్కువయిపో తోందని చెప్పింది. నేను అమ్మకి హామీ ఇచ్చాను మీ మతిమరుపు పోగొడ్తా నని.

చూసారా! మీకు నేను గుర్తు న్నాను. ఇపుడు మీ కోడలు కూడా గుర్తొచ్చింది. ఇంటికెళ్ళాక అమ్మ కూడా గుర్తుంటుంది.

అంతేకాదు ఇపుడు మీరు మరె క్కడా దిగకుండా మన ఊళ్ళోనే ట్రైన్ దిగుతారని!'' అన్నాడు బాల గోపాలం.

నీలకంతానికి అనుమానాలు, సందేహాలు అన్ని తీరిపోయినట్లని పించింది.

''ఒరేయ్ అబ్బాయ్! ఇంకా ఒక రికి మతిమరుపు మిగిలింది రోయ్!'' అన్నాడు నీలకంతం.

''ఎవరికి నాన్నా?''

''మీ అమ్మకేరా! గత నెలరోజు ల్నుంచి మరుపుమతీదేవి వ్రతం చేస్తోంది నా మతిమరుపుపోవాలని. దానికి బొత్తిగా తెలీదు..ఆ పేరుగల దేవత ఎవరూ లేరని! '' అన్నాడు నీలకంతం.

''మరుపుమతీదేవి వ్రతమే!'' నవ్వేసారంతా.

''పోన్లెండి మావయ్యా! అత్తయ్య పూజల వల్లే మీకు ఇపుడి పుడే మతిమరుపు తగ్గుతోంది!'' అంది సుమాల్య.

నీలకంతం తృప్తిగా అవునన్నట్లు తలూపాడు. అంతలో ట్రైను కది లింది.